సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ
చిత్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులు

గ్రామసభలకు హాజరవ్వాలి

- ప్రభుత్వ నిధులపై ప్రజలకు చెప్పేం దుకు చక్కటి అవకాశం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 16: ప్రభుత్వ పథకాల అమలులో భా గం గా నిర్వ హించే నాలుగైదు గ్రామస భల్లో ఎ మ్మె ల్యేలు పాల్గొంటే అవగా హన వస్తుంద ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారో గ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం మహబూ బ్‌నగర్ క లెక్ట రేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిర మ్మ ఇండ్లు పథకాల అమలుపై ఉమ్మడి జి ల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా వైద్యారోగ్య శాఖ మంత్రి హాజరై మాట్లాడారు. గ్రామస భల్లో ఎమ్మె ల్యేలు పాల్గొంటే క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి విన్న వించే అవకాశం ఉంటుందన్నారు. గ్రామా లవారీగా లబ్ధిదారులు, ఎన్ని నిధులు మం జూరయ్యాయనే అంశాలు గణాంకాలతో కూడిన సమాచారం ఎమ్మె ల్యేలకు అధికా రులు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రా రం భి చున్న పథకాల అమలులో భాగం గా నిర్వ హించే గ్రామస భల్లో ఎమ్మెల్యేలు, ఇం దిరమ్మ కమిటీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. 5రోజుల కార్య క్రమ సమాచారం నియోజకవర్గం వారీగా ఎమ్మె ల్యేలకు అంద జేయాలన్నారు. ఉమ్మ డి జిల్లాలో జరిగే రెండు, మూడు గ్రామస భలకు తాను, సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొం టామన్నారు. ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఉన్నవారికి పథకాల వర్తింపుపై క్షేత్రస్థాయిలో పరి శీలించి నిర్ణ యం తీసుకోవాలన్నారు. జిల్లాల వారీగా గ్రామస భల నిర్వహణ, అధికార బృందా లకు ఏర్పాట్లు, కార్యాచరణకు సంబంధిం చిన వివరాలను ఆయా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు వివరించారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీ నివా స్‌రెడ్డి మాట్లాడు తూ.. రైతు ఆత్మీయ భ రోసా పథకంపై ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యతిరేకం గా ప్రచారం చేస్తు న్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. కర్ణాటక ప్రభుత్వంతో చ ర్చించి జూరాలకు 5టీఎంసీల నీటిని వది లే లా చూడాలని జిల్లా ఇన్ ఛార్జి మంత్రిని కో రారు. సమా వే శంలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్సీ దామె దర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ రవి నాయక్, ఎమ్మె ల్యేలు విజయు డు, బండ్ల కృష్ణమో హన్ రెడ్డి, అనిరు ధ్‌రెడ్డి, మధుసూ దన్‌రెడ్డి, కూచుకుళ్ల రాజేశ్, మే ఘారెడ్డి, కసిరెడ్డి నారాయ ణరెడ్డి, డీసీసీబీ వై ర్మన్ వి ష్ణువర్ధన్ రెడ్డి, కలెక్టర్లు విజ యేందిర బోయి బదావత్ సంతోష్, సంతోష్, ఆదర్శ్ సుర భి, అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు.

కల్వకుర్తిలోని పాలమూరు చౌరస్తాలో ధర్నా చేస్తున్న తోటపల్లి గ్రామస్తులు

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

కల్వకుర్తిరూరల్, జనవరి 16 : కల్వకుర్తి మండలం వేపూర్ గ్రామ సమీపంలో జరి గిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మ హేశ్, బంగారయ్య కుటుంబాలకు న్యా యం చేయాలని గురువారం మృతుల కు టుంబస భ్యులు బంధువులు ధర్నా నిర్వ హించారు. మహేశ్, బంగారయ్య మృతితో ఆ కుటుంబం రోడ్డున పడిందని వారికి తగిన న్యాయం చేయాలని కోరుతూ పాల మూరు చౌరస్తాలో ప్రధాన రహదాపై దా దాపు నాలుగు గంటలకు పైగా ధర్నా చేశా రు. పోలీసులు అక్కడికి చేరు కొని కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆందో ళన విరమింప జేశారు. అదేవి ధంగా బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగమ్మ (65) చికిత్స పొందుతూ గురు వారం ఉదయం మృతి చెందినట్లు గ్రామ స్తులు తెలిపారు. ఆమె కుమారుడు మహేశ్ బుధవారం మృతి చెందగా నాగమ్మ గురు వారం మృతి చెందింది. రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన వారి కుటుంబస భ్యుల ను కల్వకుర్తి మాజీ ఎమెల్యే జైపాల్‌యా దవ్ పరామర్శించి వారి భౌతికకాయాలకు పూలమాలలు వేసి నివా ళులర్పించారు.

దైవభక్తి పెంపొందించుకోవాలి

- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ జనవరి 16 : ప్రతి ఒక్కరూ దైవ భక్తి పెంపొందించుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్రనేత గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధి లోని చెర్కూర్‌లో ఈదమ్మ, మాందాత ఉత్సవాల్లో భాగంగా గురువారం సవా రమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతి థి లుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నర్సింహముది రాజ్, మైసయ్య, అలీమొద్దీన్, నర్సింహ, నిరంజన్ నాగయ్య, శ్రీనూనాయక్, ప్రశాం త్, రాచందర్ గౌడ్, లాలయ్య, సం దీప్, రవికుమార్, రైతు బంధు సమితి అ ధ్య క్షుడు బాస్కర్‌రావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు యాద గిరి, అంబేద్కర్ సంఘం నాయకుడు శ్రీను పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి

స్నేహితుడి కుటుంబానికి సాయం

కోడేరు, జనవరి 16 : కోడేరుకు చెందిన వేముల మల్లేశ్ గత కొంత కాలం కిందట అనా రోగ్యంతో మృతి చెందారు. అయితే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో పదో తరగతి విద్యా భ్యాసం చేసిన తమ తోటి స్నేహితులు సంక్రాంతి సందర్భంగా మల్లేశ్ కుటుం బా న్ని పరామర్శించారు. అనంతరం మల్లేశ్ కూతురు లక్ష్మీపూలేపై రూ.50 వేల నగ దు ను డిపాజిట్ చేసి బాండ్‌ను మల్లేశ్ భార్య మంజులకు అంద జేశారు. కార్యక్రమంలో తోటి స్నేహి తులు బాల శేషు, రామకృష్ణ, జయలక్ష్మి, నాగశేషు ఉన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

వెల్దండ, జనవరి 16 : క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్స హించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కొత్ర మాజీ సర్పంచ్, కేపీఎల్ స్పాన్సర్ జూలురి బాల స్వామి అన్నారు. గురువారం వెల్దండ మండలం కొత్రలో గత మూడు రోజు లుగా నిర్వ హించిన కొత్ర ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ముంగిపు సందర్భంగా గెలు పొందిన జట్లకు స్పాన్సర్ బాలస్వామి నగ దుతో పాటు షీల్డ్ అంద జేశారు. కార్యక్ర మంలో నాయకులు రాజు, దశరథం, బలరాం, సక్రుతోపాటు గ్రామ యువకు లు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించాలి

- కలెక్టర్ సంతోష్

బిజినేపల్లి : పాలెంలో లేఅవుట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

బిజినేపల్లి, జనవరి 16 : రైతు భరోసా లబ్ధిదారుల వివ రాలను క్షేత్రస్థాయికి వెళ్లి అర్హులను గుర్తించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం మండలంలోని పాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 275/ఆ లోగల గ్రామ పంచాయతీ లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని గోదా ములు, రైస్‌మి ల్లులు, మైనింగ్‌కు సంబంధించిన భూములు, పరిశ్రమల, వ్యవసాయానికి యోగ్యంకాని భూములను గుర్తించి అర్హు లైన వివరాలను పకడ్బం దీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు గ్రామ పంచాయతీ కార్యా లయంలో అధికారులు సేకరించిన లబ్ధిదారుల వివరా లను కలెక్టర్ పరి శీలించారు. అదేవి ధంగా ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ సంక్షేమ పథకా లైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు పథకాల అమలుపై సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పథకాలు అందేలా అధి కారులు కృషి చేయాలని సూచించారు. ఈనెల 26న గణ తంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పథకాలు అంద జేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారిని ఎంపిక చేసేం దుకు నేటినుంచి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీ లన జరిపి జాబితా రూపొందించాలన్నారు. ఈనెల 23, 24 తేదీల్లో గ్రామసభలో జాబితా ఆమోదం ద్వారా అర్హుల జాబితాను కలెక్టర్ కార్యాలయంలో అందించాల న్నారు. రేషన్‌కార్డులకు సంబం ధించి గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షా 50 వేల వార్షిక ఆదాయం, పట్టణాల్లో రూ.2 లక్షలుగా ఉండాలన్నారు. రేషన్‌కార్డులో పేర్ల తొల గింపు, మార్పులు, అర్హత గల వారి జాబితాను రూపొందించాల న్నారు. కార్యక్రమంలో తాసీల్దార్, శ్రీరా ములు, ఎంపీ డీవో కతలప్ప, ఏవో నీతి, వ్యవసాయాధికారులు, పంచా యతీ కార్యదర్శులు ఉన్నారు.

అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు ప్రారంభం

కోడేరులో ప్రారంభమైన అంతర్రాష్ట్ర వృషభరాజముల పోటీలు

కోడేరు, జనవరి 16 : సంక్రాంతి పర్వదినాన్ని పురస్క రించుకొని కోడేరులో గురువారం అంతర్రాష్ట్ర బండలా గుడు పోటీలను నిర్వ హించారు. ఈ పోటీలను మాజీ ఎంపీపీ రామ్మో హన్‌రావు ప్రారంభించారు. పోటీల్లో ప్రథమ బహుమతి రూ.80 వేలు సురభి చలపతిరావు, ద్వితీయ బహుమతి రూ.60 వేలు పిల్లి వెంకటస్వామి, తృతీయ బహుమతి రూ.50 వేలు, బోయినపల్లి ప్రవీణ్ కుమార్‌రావు, అనుముల కృష్ణ, నాలుగో బహుమతి రూ.40 వేలు వల్లెపురమేశ్, ఐదో బహుమతి రూ.30 వేలు రవీందర్, ఆరో బహుమతి రూ.20 వేలు మానవ పాడు గోపాల్, ఏడో బహుమతి రూ.15 వేలు రంగ స్వామి, 8వ బహుమతి రూ.10 వేలు తిరుపతయ్య స్పాన్సర్ చేయగా ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులను ఎంపిక చేయాలి

లింగాల, జనవరి 16 : ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకానికి అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఎంపిక చేయాలని తాసీల్దార్ పాండునాయక్ సూచిం చారు. గురువారం మండల కేంద్ర శివారులో సాగు చేసిన పంటలు భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ వ్యవసాయ, రెవెన్యూ అధికా రులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల సాగు భూముల వివరాలను సేకరించాలన్నారు. రైతు భరోసా పథకంలో సాగు కానీ భూములు, గుట్టలు, చెరు వులు, ఇండ్ల స్థలాలు తదితర సర్వే నెంబర్లు ఉంటే వాటి వివరాలను క్షుణ్ణంగా పరి శీలించి తొల గించాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ సీతారాం, సీనియర్ అసి స్టెంట్ తిరుపతమ్మ, సర్వేయర్ రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి శివానంద్, రవి, షోయబ్ పాల్గొన్నారు.

రైతు భరోసా అమలుకు భూముల సర్వే

తాడూరు, జనవరి 16 : ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకానికి గ్రామాల్లో సాగుయోగ్యమైన భూములకు సంబంధించి సర్వే ప్రా రంభించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సందీ ప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎం పీడీవో సమావేశ మందిరంలో ఏఈవోలు, పంచాయ తీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాడూరు మండల వ్యా ప్తంగా నాలుగు సర్వే కమిటీలను ఏర్పాటు చేశారు. సమా వేశంలో తాసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీవో బ్రహ్మచారి పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

బిజినేపల్లి, జనవరి 16 : ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా శనివారం జరగబోయే జవ హర్ నవోదయ విద్యాలయం 6వ తరగతి ప్రవేశప రీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ తెలిపారు. గురువారం బిజినేపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పరీక్షా కేంద్రాల సూపరిం టెం డెంట్లు, పరి శీలకులకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. కాగా సమావేశానికి జిల్లా విద్యా అదనపు కమిషన్ రాజశేఖర్‌రావు, పరీక్షా పర్య వేక్షకులు భాస్కరాచార్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నవో దయ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉమ్మడి వ్యాప్తంగా 27 పరీక్షా కేంద్రాల్లో 6 వేలకుపైగా విద్యార్థులు పరీక్షకు హాజ ర వుతున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

అచ్చం పేట టౌన్, జనవరి 16 : అచ్చం పేట పట్టణం లోని కావేరి పాలీ క్లీనిక్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవం త మైంది. ఈ సందర్భంగా క్లబ్ అధ్య క్షుడు మక్తాల వెంక టేశ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 220మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్ గోపిశెట్టి నర్సిం హులు, విజ య్‌కుమార్, మండికారి బాలాజీ, పాలిశెట్టి నరేశ్, డాక్టర్ వెంకటేశ్, డాక్టర్ లింగా చారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా అమరేందర్

నాగర్‌కర్నూల్, జనవరి 16 : నాగర్‌కర్నూల్ జిల్లా అద నపు కలెక్టర్(రెవెన్యూ)గా అమ రేందర్ గురువారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బాధ్య తలు స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ బదావత్ సంతోష్‌తోను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. నల్లగొండ జిల్లా రెవెన్యూ అధికారిగా పని చేసి జిల్లాకు అదనపు కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యదర్శిని బదిలీ చేయాలి

బిజినేపల్లి, జనవరి16 : పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలని కారుకొండ తండా గ్రామ వాసులు గురువారం ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సుధీర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాములునాయక్, తిరుపతి, శంకర్, గణేశ్, రవి తదితరులు ఉన్నారు.

శ్రీశైల క్షేత్రంలో పారిశుధ్య చర్యలు

పారిశుధ్య పనులు ప్రారంభిస్తున్న ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం, జనవరి 16 : స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా క్షేత్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈవో శ్రీనివాసరావు అన్నారు. గురు వారం ఉద యం గంగా ధర మండపం నుంచి నందిమం డపం వరకు ఈవో, అధికారులు సిబ్బంది స్వచ్ఛ శ్రీశైలం ప్లకార్డులు బ్యానర్లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ శ్రీశైలం కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. క్షేత్రాన్ని జోన్లు 6, 11 సెక్టార్లుగా విభ జించి శిఖరం, పాలధార పంచధార, టోల్‌గేట్ మొదలు కొని పాతాళగంగ వరకు ఆలయ అధికారులు సిబ్బంది తోపాటు శివ సేవకులు కలిసి 66 నిర్ణీత ప్రదేశాల్లో ఒకేసారి పారిశుధ్య చర్యలు చేప ట్టారు. కార్యక్రమంలో ఈవో శ్రీని వాసరావు, డిప్యూటీ ఈవో రమ ణమ్మ , ఈఈ నర్సిం హా రెడ్డి, ఏఈవోలు, ప ర్య వేక్షకులు, సిబ్బంది ఉన్నారు.

రూ.6,11,111 గెలుచుకున్న క్రికెట్ జట్టు

క్రికెట్‌లో విజేతగా నిలిచిన నాగర్‌కర్నూల్ జట్టు

నాగర్‌క ర్నూల్ రూరల్, జనవరి 16 : జనవరి 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్ట ణంలో ఖైజర్ జఫై గోల్డ్ కప్-2025 టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో నాగర్‌కర్నూల్‌కు చెందిన డా లీ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. నిర్ణీత 20ఓవర్ల మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేపట్టిన డాలీ క్రికెట్ టీం 167 పరుగులు చేసింది. తదుపరి బ్యాటింగ్ చేసిన నేషనల్ ఖ లీం టీం 163 పరుగులు వద్ద ఆలౌట్ అయింది. చివరి ఓవర్‌లో 6బాల్స్‌కు 6పరుగులు చేయాల్సి ఉండగా మొ దటి బాల్ డాట్, రెండో బాల్‌కు ఒక పరుగు, మూడో బాల్‌కు పరుగుకు ప్రయత్నిం చగా క్రీజులో ఉన్న బ్యాట్స్ మెన్ వైపు ఇంకో ఎండ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్ పరుగు తీశా డు. ఈ లోపు ఫీల్డర్ బాల్ బౌలర్‌కి అందించాడు. బౌలర్ స్టంప్స్‌కు కొట్టి బ్యాట్స్‌మెన్‌ను అవుట్ చేశారు. ఇలా ఎం తో ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో డాలీ సీసీ క్రికెట్ టీం అద్భుత విజ యాన్ని తన సొంతం చేసుకుంది. విజేతగా నిలిచిన డాలీ సీసీ టీంకు విన్నర్ ట్రోఫీతోపాటు రూ.6,11,111లు ప్రైజ్‌మనీని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్యయాదవ్ అంద జే శారు. డాలీ సీసీ టీంకు స్పాన్సర్లుగా కొత్తపల్లి సుభాష్, శివ వ్యవహరించారు. డాలీ సీసీ టీంకు కెప్టెన్‌గా హరీశ్ రెడ్డి, నేషనల్ టీంకు కెప్టెన్‌గా సుల్తాన్ అన్సారీ ఉన్నారు.

రోడ్డు పనులు పరిశీలించిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కొల్లాపూర్‌లో రోడ్డు పనులు పరిశీలిస్తున్న కౌన్సిలర్లు

కొల్లాపూర్ రూరల్, జనవరి 16 : కొల్లాపూర్ పట్టణం లోని 4వ వార్డులో ఎన్నో ఏండ్లుగా ఉన్న కాలిబాటను రోడ్డుగా మార్చేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం టీయూఎ ఫ్‌ఐడీసీ నిధుల నుంచి రూ.3.5లక్షలు మంజూ రు చేసింది. గురువారం వీటికి సంబంధించిన పనులను కౌన్సిలర్ పసుపుల కృష్ణ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మన్యం పరిశీ లించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పసుపుల కృష్ణ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నాటి రోడ్డు గత పాలకుల నిర్ల క్ష్యానికి గురైందన్నారు. 4వ వార్డులో కాలిబాట గురించి ప్రజల విన్నపం మేరకు అప్పటి ఎమ్మెల్యే బీరం హర్షవర్ ధన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి టీయూఎ ఫ్‌ఐడీసీ నిధుల నుంచి రూ.3.5లక్షలు మంజూ రు చేయించారని చెప్పారు. అదేవి ధంగా 4వ వార్డులో దళి తులు అధికంగా ఉండడంతో ఆ వార్డు అభివృద్ధి కోసం మున్సిపల్ అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయించి బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి రూ.60ల క్షలు పార్క్ నిర్మా ణానికి, బస్తీ దవాఖానకు రూ.16 లక్షలు మంజూరు చేయించారని వివరించారు. నేడు కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో కొల్లాపూర్ పట్టణం ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయన విమర్శించారు. రోడ్డు పనులు పరి శీలించిన వారిలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కృష్ణ మూర్తి, పోడేండ్ల సత్యం యాదవ్ తదితరులు ఉన్నారు.

చారకొండలో ఎక్సైజ్ దాడులు

- 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

కల్వకుర్తి/చారకొండ, జనవరి 16 : గుడుంబా నిర్మూ లనలో భాగంగా ఈనెల16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యాచర ణలో భాగంగా గురు వారం కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని చారకొండ మండల కేంద్రంతోపాటు రామచంద్రాపురంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో 500 లీట ర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అదేవి ధంగా ఐదు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసు కొని పందులు శ్రీను తో పాటు మరొకరిపై కేసు నమోదు చేశారు. దాడుల్లో సీఐలు వెంకట్‌రెడ్డి, వెంక టేశ్వర్ రెడ్డి, కవిత తోపాటు ఎక్సైజ్, చార కొండ పోలీసులు పాల్గొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

నాగర్‌క ర్నూల్ రూరల్, జనవరి 16 : తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని రఘుకు సీఐటీయూ కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాం డ్ చేశారు. ఈమేరకు గురువారం జిల్లా దవా ఖాన సూప రింటెం డెంట్ రఘుకు వినతిపత్రం అంద జేశారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు వర్ధం పర్వతాలు, సహాయ కార్యదర్శి పొదిల రామయ్య పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలి

- టీఎస్ఆర్టీసీ ఆర్ఎం సంతోష్‌కుమార్

కల్వకుర్తి రూరల్, జనవరి16 : టీఎస్ఆర్టీసీ ద్వారా ప్రయా ణికులకు మెరు గైన సేవలందించాలని టీఎ స్ఆర్టీసీ ఆర్ఎం సంతో ష్‌కుమార్ సూచించారు. గురువారం కల్వ కుర్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్‌ను ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంగణంలోని షాప్ లను పరిశీలించారు. ప్రయా ణికుల రద్దీ దృష్ట్యా బస్టాం డ్‌లో ప్లాట్‌ఫాంల సంఖ్య పెంచాలన్నారు. ప్రయా ణికులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా తగిన విధంగా బస్సులను నడిపించాలన్నారు. కార్యక్రమంలో డీఎం సుభాషిణి, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

రుణమాఫీ కోసం నేడు రైతుల ర్యాలీ

కల్వకుర్తి, జనవరి 16 : కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో రుణమాఫీ కానీ రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కల్వకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రైతు జేఏసీ నాయకుడు బండెల రాంచంద్రా డ్డి తెలిపారు. గురువారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ పరి ధిలో రుణమాఫీ కాని రైతులతో నెల రోజుల కిందట జేఏసీని ఏర్పాటు చేశా మని, రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేం దుకు వీలుగా జేఏసీలో పలు తీర్మానాలు చేశామని చెప్పారు. అం దులో భాగంగా గ్రామ గ్రామాన రుణమాఫీ కాని రైతుల జాబి తా సేకరించామని, ఉద్యమంలో భాగంగా శుక్రవారం కల్వ కుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో రుణమాఫీ కాని రైతు లతో సమావేశం ఏర్పాటు చేశామని, సమావేశం అనంతరం ర్యాలీగా ఆర్టీవో కార్యాల యానికి చేరు కొని అధికారులకు విన తిపత్రం అంద జేస్తామన్నారు. కార్యక్రమానికి మండలంలోని రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

కల్వకుర్తి, జనవరి 16 : కల్వకుర్తి మున్సిపాలి టీలో సాధా రణ నిధుల నుంచి చేపట్టిన అభివృద్ధి పనులకు శుక్రవారం ప్రారంభోత్సవాలు చేపడుతున్నామని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్వకుర్తిలోని ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫి క్ సిగ్నల్స్‌కు సాధారణ నిధులు నుంచి తీర్మానం అమోదించి నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. పాలమూరు, హైద్రా బాద్ చౌరస్తాల్లో దాదాపు రూ.17లక్షలు వెచ్చించి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్లు చైర్మన్ వివరించారు. అదే విధంగా ముస్లింల భౌతిక కాయాలను ఖబ్రాస్థాన్ తరలించేం దుకు వీలుగా దాదాపు రూ.18ల క్షలు వెచ్చించి వాహనాన్ని కొను గోలు చేశామని చెప్పారు. ట్రాఫిక్ లైట్లను, వాహనాన్ని ప్రారంభించేందుకు ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరు కాను న్నట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు.

ఉప్పలకు శుభాకాంక్షల వెల్లువ



ఉప్పలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్‌వీ నేత గణేశ్

కల్వకుర్తి, జనవరి 16 : ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంక టేశ్‌కు గురు వారం బీఆర్ఎస్‌వీ మండలా ధ్య క్షుడు గణేశ్ పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కల్వకుర్తి రూరల్, జనవరి16 : కల్వకుర్తి పట్టణంలోని టీఎ స్ఆర్టీ